క్లుప్తంగా

కంఠమహేశ్వర పండుగ



కాసరబాదలో శ్రీ కంఠమహేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేస్తున్న జెడ్పీటీసీ జీడి భిక్షం

సూర్యాపేట రూరల్ : మండల పరిధిలోని కాసరబాద గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జెడ్పీటీసీ జీడి భిక్షం, సర్పంచ్ రేణుకనరేష్, ఎంపీటీసీ నాగమ్మసైదులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, రమణారెడ్డి, వెంకట్‌రెడ్డి, స్వప్న, నాగరాజు, దశరథ, జానయ్య, నాగరాజు, ప్రేమ్, సైదులు, సుధాకర్, నరేష్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ గెలుపుపై హర్షం

సూర్యాపేటటౌన్ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘం ఎన్నికల్లో ఎస్‌ఎఫ్‌ఐ కూటమి ఘనవిజయం సాధించటం పట్ల జిల్లా కేంద్రంలోని 60ఫీట్ల రోడ్డులో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ మాట్లాడారు. మతోన్మాద ఏబీవీపీ గుండాలు అరాచకం సృష్టించినా.. విద్యార్థులు చైతన్యవంతమై ఎస్‌ఎఫ్‌ఐ కూటమికి పట్టం కట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు బానోత్ వినోద్ కుమార్, జిల్లేపల్లి నరసింహారావు, కాసాని కిషోర్, బోయిల్ల నవీన్, సానబోయిన ఉపేందర్, భద్రయ్య, గడ్డం వినోద్, వినయ్, పవన్, అరుణ్, లెనిన్ పాల్గొన్నారు.

పత్తికి మద్దతు ధర పెంచాలి

నాగారం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పత్తికి మద్దతు ధర పెంచి రైతులను ఆదుకోవాలని యూత్‌కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఎస్‌కే.వలీ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మద్దతు ధర లేకపోవడంతో పత్తిని అమ్ముకునే పరిస్థితి లేక ఇళ్లలోనే నిల్వ చేసుకొని నష్టపోతున్నారని అన్నారు. పత్తికి రూ.10వేలు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఆయనతో పాటు యూత్‌కాంగ్రెస్ నాయకులు హుస్సేన్, అక్బర్ బాషా, జానీ, సురేష్, ప్రవీణ్, సలీం, బడేసాబ్, సైదులు, బడేన్ తదితరులు ఉన్నారు.

నేటి నుంచి కొమ్మాలలో 'కంటి వెలుగు'

అర్వపల్లి : మండలంలోని కొమ్మాలలో సోమవారం నుంచి కంటి వెలుగు శిబిరం ప్రారంభమవుతుందని కంటి వెలుగు వైద్యాధికారి డాక్టర్ చినపాక మణిరత్నం, సీహెచ్‌ఓ ఎల్.చరణ్ ఆదివారం తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న క్లబ్ సభ్యులు

నూతనకల్ : లయన్స్ క్లబ్ నూతనకల్ ఆధ్వర్యంలో ఆదివారం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సాబాది వెంకట్‌రెడ్డి, లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎస్‌కే. నాగుల్ మీరా, బందు కృష్ణయ్య, పన్నాల మల్లారెడ్డి, ఇమ్మారెడ్డి రాజాబహదూర్‌రెడ్డి పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



పాత సూర్యాపేటలో భూమి పూజలో పాల్గొన్న నాయకులు

ఆత్మకూరు : పాత సూర్యాపేటలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ఆదివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పొన్నాల అలివేలు మాట్లాడారు. గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో విగ్రహ దాత వరికుప్పల లింగయ్య, మాజీ ఎంపీటీసీ పన్నాల కృష్ణారెడ్డి, కరుణాకర్ రెడ్డి, సామ నర్సిరెడ్డి, విజయ్, దామోదర్ రెడ్డి, గోపగాని మల్లయ్య, టీఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పుట్టల శ్రవణ్ కుమార్, మండల అధ్యక్షుడు బొడ్డు మల్సూర్, వివిధ సంఘాల నాయకులు సూరారపు నాగయ్య, నాగేందర్, ఎల్లయ్య, మరియమ్మ, వెంకన్న, లక్ష్మణ్, వీరయ్య, ముత్తయ్య, ఎల్ల స్వామి, వీరయ్య, సైదులు, హరీష్, గణేష్, శ్రీకాంత్, మల్లయ్య, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందజేత

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీషిర్డీ సాయి మందిరంలో నిర్మిస్తున్న భోజనశాలకు మండల కేంద్రానికి చెందిన పందిరి శ్రీనివాస రెడ్డి కవిత దంపతులు ఆదివారం రూ. 26,111 లు ఆలయ కమిటీ సభ్యులకు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మండవ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య పాల్గొన్నారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించేలా..

- పదో తరగతి విద్యార్థులకు కొనసాగుతున్న ప్రత్యేక తరగతులు
- వచ్చే నెల 30వరకు నిర్వహణ
- జాజిరెడ్డిగూడెం మండలంలో మొత్తం 332 మంది విద్యార్థులు



ప్రత్యేక తరగతులకు హాజరైన విద్యార్థులు

అర్వపల్లి : పదో తరగతిలో 100శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తున్నారు. ఇప్పటికే పాఠశాలల్లో సిలబస్ పూర్తిచేసి.. ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తున్నారు.

అల్పాహారం అందిస్తూ..

ప్రభుత్వం ఈసారి విద్యార్థులకు ప్రత్యేకంగా అల్పాహారం కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. విద్యాశాఖ ఆధ్వర్యంలో ఒక్కో విద్యార్థికి రూ.15వెచ్చించి అల్పాహారం (స్నాక్స్) అందిస్తున్నారు. ఉదయం 8.30 నుంచి 9.30వరకు, సాయంత్రం 4గంటల నంచి 5.45వరకు ఈ ప్రత్యేక తరగతులు జరుగుతున్నాయి. మండలంలోని 8పాఠశాలలు, కేజీబీవీలకు చెందిన 332మంది విద్యార్థిని, విద్యార్థులు ప్రత్యేక తరగతులకు హాజరవుతున్నారు. ఉపాధ్యాయులు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వారికి సులువైన పద్ధతిలో పాఠ్యాంశాలు బోధిస్తున్నారు. విద్యార్థులకు అల్పాహారం కింద స్నాక్స్, అరటిపండ్లు, శనగలు, పల్లిపట్టీలు అందిస్తున్నారు. విద్యాశాఖ 40రోజుల ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ప్రత్యేక తరగతులు అమలు చేస్తుండగా మార్చి 30వరకు ఈ ప్రక్రియ కొనసాగనుంది. ఈ సందర్భంగా పిల్లలకు స్లిప్‌టెస్టులు, మోడల్ పేపర్లతో పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 27నుంచి ప్రీఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నారు.

ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు



టెన్త్ విద్యార్థులకు ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఈసారి అల్పాహారం కూడా అందిస్తున్నారు. ఉపాధ్యాయులు పాఠ్యాంశాలలోని సందేహాలను నివృత్తి చేస్తున్నారు. ఈప్రత్యేక తరగతులు మాకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి.

\- జితేందర్, విద్యార్థి, 10వతరగతి

వెనుకబడిన విద్యార్థులపై మరింత శ్రద్ధ



మా పాఠశాలలో పదో తరగతి నందు అత్యధికంగా 109 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీరికి అల్పాహారం అందిస్తూ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. గతంలో మాదిరిగానే ఈసారి కూడా మా పాఠశాలలో 100శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వారి సందేహాలను నివృత్తి చేస్తున్నారు.

\- జెల్లా ప్రసాద్, హెచ్‌ఎం, అర్వపల్లి జెడ్పీహెచ్‌ఎస్

రైతు రుణమాఫీ అమలు చేయాలి

- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న సంకినేని వెంకటేశ్వర్‌రావు

చివ్వెంల : రైతులకు రూ.లక్ష రుణమాఫీ వెంటనే అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మున్యానాయక్ తండాకు చెందిన పలు పార్టీల కార్యకర్తలు ఆదివారం ఆయన సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో సంకినేని మాట్లాడారు. రుణమాఫీ అమలుచేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కౌలు రైతులకు రైతు బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉచిత విద్యుత్ 24 గంటలు ఇస్తామని.. ఇప్పుడు 9 గంటలు మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. ఆటోమెటిక్ స్టార్టర్లు తొలగించి రైతులను మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాల వల్ల కేంద్ర ప్రభుత్వ పథకాలు రైతులకు చేరడం లేదని ఆరోపించారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన ద్వారా రైతులకు పంట పెట్టుబడి సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పేర్వాల లక్ష్మణ్‌రావు, కర్నాటి కిషన్, ధరావతు శ్రీనివాస్ నాయక్, తుక్కాని మన్మథరెడ్డి, కొణతం అప్పిరెడ్డి, జంపాల వెంకటేశ్వర్లు, బిట్టు నాగరాజు, రమావతు మంగ్తా నాయక్, ధరావతు రవి, అశోక్, రమేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బీమా దరఖాస్తుల నమోదు పరిశీలన



బీమా దరఖాస్తుల నమోదును పరిశీలిస్తున్న గండూరి కృపాకర్, తదితరులు



భానుపురి : వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యబృందం

సూర్యాపేట : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ ఉచిత ఆరోగ్య బీమా ఆన్‌లైన్ నమోదు కార్యక్రమాన్ని వార్డు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్‌ఎస్ నాయకుడు గండూరి కృపాకర్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని 45 వార్డులో గత ఆరు రోజులుగా నిర్వహిస్తున్న ఆరోగ్య శ్రీ ఆయుష్మాన్ భారత్ ఆన్‌లైన్ నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బేజుగం ఫణి, వెంకటేష్, సాలయ్య, భిక్షం, సతీష్, ఇస్మాయిల్, సందీప్, ఆపరేటర్స్ ఆనందం పాండు, గుగులోత్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

భానుపురి : ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని జిల్లా బీఆర్‌ఎస్ నాయకులు గండూరి కృపాకర్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ప్రెసిడెంట్ ముప్పారపు నరేందర్ అన్నారు. ఆదివారం స్థానిక బేబీమూన్ పాఠశాలలో పద్మశాలి యువజన సంఘం, గ్రీన్ క్లబ్ ట్రస్ట్, ది క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అపోలో డయాగ్నస్టిక్ సెంటర్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత డయాబెటిక్, కొలెస్ట్రాల్ పరీక్షలను వారు ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పెండెం చంద్రశేఖర్, గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ప్రెసిడెంట్ ముప్పారపు నరేందర్, సెక్రటరీ డాక్టర్ తోట కిరణ్, లయన్స్ క్లబ్ ట్రెజరర్ రాచకొండ శ్రీనివాస్, బజ్జూరి శ్రీనివాస్, తెరటపల్లి సతీష్, పద్మశాలి సంఘం నాయకులు ఎలగందుల సుదర్శన్, పున్న వెంకన్న, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు మిట్టకోల యుగందర్, మిట్టపల్లి రమేష్, ది క్లాత్ మర్చంట్ అసోసియేషన్ నాయకులు దూలం నగేష్, అనంతుల రాజేశ్వర్ రావు, అపోలో డయాగ్నస్టిక్ నిర్వాహకులు గంజి రామ్ చరణ్, రాపోలు సంతోష్, కుక్కడపు సాలయ్య, సందీప్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



జాజిరెడ్డిగూడెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆనాటి గురువులతో పూర్వ విద్యార్థులు



పూర్వ విద్యార్థుల సమ్మేళనం సందర్భంగా చిన్నారి లక్ష్మీఐశ్వర్య నృత్య ప్రదర్శన

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో 1988–89 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకున్నారు. 34 ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో అంతా కలిసి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. తమకు చిన్ననాడు చదువు చెప్పిన గురువులను ఆహ్వానించి వారికి సన్మానం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పూర్వ విద్యార్థి పెద్ది శ్రీనివాస్ కూతురు లక్ష్మీఐశ్వర్య కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ప్రస్తుత హైస్కూల్ హెచ్‌ఎం కె. తబిత, రిటైర్డ్ హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు సోలిపురం రంగారెడ్డి, పాపిరెడ్డి, కర్నాటి రంగయ్య, సుతారపు కిష్టయ్య, పజ్జూరి మోహన్‌రెడ్డి, గొల్లబోయిన అక్కులు, ఎల్లంల కొమిరెల్లి, రోజ, పూర్వ విద్యార్థులు దాసరి సోమయ్య, ధర్మారపు వెంకటయ్య, పీవై రమేష్, పెద్ది శ్రీను, దుర్గం వెంకటయ్య, పగిళ్ల సైదులు, దడిపల్లి వెంకట్, ఏలె వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, రవీందర్, శ్రీను, సోమయ్య, వెంకన్న, నాగరాజు, అరుణ, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

పెన్‌పహాడ్ : రాష్ట్రంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ అన్నారు. ఆదివారం మేగ్యాతండా, దుబ్బతండా, న్యూబంజారాహిల్స్, జానారెడ్డి నగర్ తండాల్లో మహాసభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మార్చి 1, 2, 3 తేదీల్లో మిర్యాలగూడలో జరిగే గిరిజన సంఘం రాష్ట్ర మూడో మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుంజా వెంకటేశ్వర్లు, జగపతి, శంకర్, నెహ్రూ, సైదా, భీమ్లా తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

పార్టీ కార్యకర్తలకు అండగా బీఆర్‌ఎస్



అర్వపల్లి : బీమా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్



తిరుమలగిరి : తాటిపాములలో పూజలు చేస్తున్న గాదరి కిశోర్‌కుమార్



తిరుమలగిరిలో చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

అర్వపల్లి : బీఆర్‌ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు ప్రమాద బీమా వర్తిస్తుందని, ఈ బీమాతో కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. పార్టీ సభ్యత్వం కలిగిన ఉయ్యాలవాడ గ్రామస్తుడు పాటి యల్లారెడ్డి, కుంచమర్తి వాసి మేడె వినోద్‌కుమార్, జాజిరెడ్డిగూడెం వాసి ఈర్ల పిచ్చయ్యలు ఇటీవల ప్రమాదవశాత్తు మరణించడంతో ఒక్కొక్కరికి రూ. 2లక్షల చొప్పున ప్రమాదబీమా చెక్కులు మంజూరయ్యాయి. ఆ చెక్కులను ఆదివారం తిరుమలగిరిలోని క్యాంపు కార్యాలయంలో మృతుల కుటుంబీకులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, జిల్లా నాయకుడు మొరిశెట్టి ఉపేందర్, సర్పంచ్‌లు కుంభం ఉషారాణినాగరాణి, ఉగ్గం ఉపేంద్రలింగరాజు, సాగర్ల బుచ్చయ్య, దుబ్బాక ఎల్లంరాజు, గుండె ఈశ్వర్, కుంభం నాగరాజు, చింతల సురేష్, నర్సింగ సందీప్, గండమల్ల యల్లయ్య, మహేష్, ప్రవీణ్, ఏడుకొండలు, రామకృష్ణ, రాజు, సతీష్ పాల్గొన్నారు.

పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

తిరుమలగిరి : పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. తాటిపాముల గ్రామంలో దుర్గామాత ఆలయ 3వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్ర శోభశ్రీనివాస్, తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనీరాజశేఖర్, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, మార్కెట్ డైరెక్టర్ అంజయ్య, నరోత్తమ్‌రెడ్డి, కౌన్సిలర్లు బత్తుల శ్రీను, ప్రియలతారాము గౌడ్, నరోత్తమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్ చెక్కు పంపిణీ

తుంగతుర్తి : కార్యకర్తలకు బీఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. తుంగతుర్తి మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన మల్లేపాక పూలమ్మకు ఆమె భర్త ప్రమాదంలో చనిపోవడంతో మంజూరైన రూ.2లక్షల పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును ఆదివారం తిరుమలగిరిలోని ఎమ్మెల్యే నివాసంలో పంపిణీ చేసి మాట్లాడారు. ప్రతి కార్యకర్త పార్టీ సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం, సర్పంచ్ నకిరేకంటి విజయ్, సింహాద్రి, అయోధ్య, లింగయ్య, ఉప్పలయ్య పాల్గొన్నారు.

బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం



మాట్లాడుతున్న మల్లేపాక సాయిబాబా

తుంగతుర్తి : వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబా అన్నారు. ప్రజాగోస- బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ గ్రామ, గ్రామాన బీజేపీ భరోసా సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో నిరంకుశ, అవినీతి, కుటుంబ పాలనతో ప్రజలు విసిగిపోయారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు రేషన్ బియ్యాన్ని కూడా ఇచ్చే పరిస్థితిలో లేదన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఉచిత విద్య, వైద్యం, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అంతయ్య, మల్లేపాక వీరయ్య, నాగరాజు, సైదులు, వీరభద్రయ్య, నాగయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నట్టల నివారణ మందు పంపిణీ

అర్వపల్లి : జీవాల్లో నట్టల నివారణ కోసం ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న మందులను గొర్రెల, మేకల పెంపకందారులు తప్పకుండా వేయించాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ బి.అర్జున్ కోరారు. ఆదివారం కోమటిపల్లి గ్రామంలో జీవాలకు నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 1600జీవాలకు నట్టల నివారణ మందు తాపించారు. ఈ కార్యక్రమంలో వీఎల్‌ఓ కేఎస్‌ఎస్ పద్మ, పెంపకందారులు జాల వెంకన్న, నున్న సాలయ్య, లింగయ్య, ఓఎస్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

బీఎన్‌రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి



బీఎన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

నూతనకల్ : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ పార్లమెంట్ సభ్యుడు భీంరెడ్డి నర్సింహారెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తగట్టు మల్లయ్య కోరారు. బీఎన్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్‌గౌడ్, సామాజిక జంబూద్వీప నాయకులు పత్తెపురం యాదగిరి, మొగుళ్ల భిక్షం, ఈదురు వీరపాపయ్య, తన్నీరు శ్రీరాములు, మైలారపు ఉప్పలయ్య పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ

- ఎండల తీవ్రతకు నర్సరీల్లో మొక్కలు వాడిపోకుండా చర్యలు
- నీటిని అందిస్తూ నిత్యం పర్యవేక్షిస్తున్న సిబ్బంది
- గ్రామాల్లో నర్సరీలకు చలువ పందిళ్ల ఏర్పాటు



లింగాల నర్సరీలో మొక్కల రక్షణకు ఏర్పాటు చేసిన గ్రీన్‌షెడ్

పెన్‌పహాడ్ : హరితహారం కార్యక్రమంలో భాగంగా మండలంలోని ప్రతి పంచాయతీలో నర్సరీ ఏర్పాటు చేసి మొక్కల పెంపకం చేపడుతున్నారు. ప్రతి పంచాయతీలో 11వేల చొప్పున మొత్తం మండల వ్యాప్తంగా 2లక్షల 76వేల మొక్కలు పెంచుతున్నారు. అయితే ప్రస్తుతం రోజురోజుకూ ఎండలు ముదిరిపోతున్నాయి. దీంతో నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా ఉపాధి హామీ సిబ్బంది, అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. ఎండల నుంచి మొక్కలను కాపాడేందుకు చలువ పందిళ్లు ఏర్పాటు చేస్తున్నారు. కానీ ఉష్ణోగ్రతలు పెరగడంతో నర్సరీల్లో మొక్కల పరిస్థితి పూర్తి అయోమయంగా ఉందని నిర్వాహకులు తెలుపుతున్నారు. నర్సరీలను పూర్తిగా కమ్మేసేలా నీడతో కూడిన గ్రీన్‌షెడ్లు ఏర్పాటు చేసినప్పటికీ మొక్కలు ఎండవేడిమిని తట్టుకోలేక ఎండిపోతున్నాయని సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సిబ్బంది నిత్యం వాటిని పర్యవేక్షిస్తూ ఉదయం, సాయంత్రం వేళల్లో నీరు పోస్తున్నారు. ఎప్పటికప్పుడు సంరక్షణ చర్యలు తీసుకుంటున్నారు.

ఎండలకు వాడిపోకుండా..



గ్రామాల్లో ఉపాధి హామీ పథకంలో ఏర్పాటు చేసిన నర్సరీల్లో మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నాం. ఎండలకు మొక్కలు వాడిపోకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. మొక్కల రక్షణకు చలువ పందిళ్లు ఏర్పాటు చేశాం. ప్రతి నర్సరీలో మొక్కలకు ఉదయం, సాయంత్రం వేళల్లో నీరు పోయిస్తున్నాం.

\- రవి, ఏపీఓ

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు దేశానికే ఆదర్శం

నడిగూడెం : కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కాగితరామచంద్రాపురం, నారాయణపురం, సిరిపురం గ్రామాల్లోని పలువురు లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎం సహాయ నిధి చెక్కులను ఆయన ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ప్రభుత్వమే ఇళ్లకు వెళ్లి చెక్కులను అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యాతాకుల జ్యోతి, జెడ్పీటీసీ బాణాల కవిత, ఇన్‌చార్జ్ తహసీల్దార్ జవహర్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కాసాని వెంకటేశ్వర్లు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దేవబత్తిని వెంకటనర్సయ్య, గ్రామాల సర్పంచ్ మొక్క లక్ష్మీవీణ, అట్లూరి నాగేందర్‌రెడ్డి, మంచికంటి వెంకటరెడ్డి, ఎంపీటీసీ గార్లపాటి మాలతి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, నడిగూడెం సహకార సంఘం చైర్మన్ పుట్టా రమేష్, దేవబత్తిని సురేష్‌ప్రసాద్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

స్టార్టర్ల తొలగింపును వ్యతిరేకిస్తూ నిరసన



నిరసన తెలుపుతున్న నాయకులు

చివ్వెంల : వ్యవసాయ బావుల ఆటోమెటిక్ స్టార్టర్ల తొలగింపును నిలిపివేయాలని కోరుతూ ఆదివారం గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో మొగ్గయ్యగూడెం గ్రామంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల రైతులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 50 వేల మోటార్ల కనెక్షన్లు ఉన్నాయని, వీటి కింద సుమారు 6 లక్షల ఎకరాల్లో వ్యవసాయం సాగువుతుందన్నారు. పొట్ట దశలో ఉన్న పొలాలు అధికారుల తీరుతో ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. స్టార్టర్ల తొలగింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోకుంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోణకంచి వీర భద్రయ్య, కోడి బండ్లయ్య, భాష్పంగు సునీల్, అనంతుల యల్లయ్య, శిగ రవి, అబ్బాస్, రాణి, సుమన్, వెంకన్న, శ్రీను, భీముడు, భుజంగం పాల్గొన్నారు.

ప్రలోభ రాజకీయాల గుట్టు రట్టు చేస్తా

- టీజేఎస్ ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్



సమావేశంలో మాట్లాడుతున్న కుంట్ల ధర్మార్జున్

భానుపురి : సూర్యాపేట నియోజకవర్గంలో సాగుతున్న అభివృద్ధి ముసుగు, ప్రలోభ రాజకీయాల గుట్టు రట్టు చేస్తానని తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుంట్ల ధర్మార్జున్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ జనసమితి కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. ప్రలోభాలకు గురిచేసి అధికారం పొందాలనుకునే వారికి రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెబుతారని తెలిపారు. మంత్రి జగదీశ్‌రెడ్డి చెబుతున్న ఏ నిర్మాణాన్ని కదిలించినా అవినీతి పుట్టలు బయటపడతాయన్నారు. కలెక్టరేట్ సొంత భవన నిర్మాణ జాప్యం, అద్దె భవనం కొనసాగింపు ఒక పెద్ద కుంభకోణమన్నారు. దురాజ్‌పల్లి జాతర చుట్టూ అవినీతి, అక్రమాలు జరిగాయని, ఈ అవినీతి పాపాల పుట్టను సూర్యాపేట నుంచి తొలగించేందుకు తెలంగాణ ఉద్యమ శక్తులు, ప్రజాస్వామిక శక్తులు ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు మాంద్ర మల్లయ్య, రాష్ట్ర కమిటీ సభ్యుడు గట్ల రమాశంకర్, యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారబోయిన కిరణ్, జిల్లా ఉపాధ్యక్షుడు కంబాలపల్లి శ్రీనివాస్, లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ కుంచం చంద్రకాంత్, కో కన్వీనర్ వీరేష్, మైనార్టీ సెల్ జిల్లా కన్వీనర్ రఫీ, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ బచ్చలకూరి గోపి, విద్యార్థి జన సమితి అధ్యక్షుడు వినయ్‌గౌడ్, తెలంగాణ యువజన సమితి జిల్లా అధ్యక్షుడు భిక్షంనాయక్, మహిళ జనసమితి జిల్లా కన్వీనర్ లక్ష్మి, యువజన సమితి రాష్ట్ర నాయకుడు బుద్ధి శంకర్‌గౌడ్, జన సమితి సూర్యాపేట పట్టణ అధ్యక్షుడు బంధన్ నాయక్, ఆత్మకూర్ మండల పార్టీ అధ్యక్షుడు కొల్లు కృష్ణారెడ్డి, నాయకులు సుమన్ నాయక్, మల్సూర్, నిమ్మాది చిన్న భిక్షం, వలికి రాజు, దేవత్ సతీష్, యాకోబు రెడ్డి, హరీష్, గోపి, బీసు యాకస్వామి, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు జిల్లా స్థాయి చెస్ పోటీలు

కోదాడఅర్బన్ : చదరంగంతో పిల్లల్లో మేధోశక్తి పెరుగుతుందని వాగ్దేవి విద్యాసంస్థల చైర్‌పర్సన్ బాణాల వసంతవెంకటరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని వాగ్దేవి కళాశాలలో బాణాల వెంకటరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అండర్ -15 చెస్‌పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొత్తం 161మంది క్రీడాకారులు పాల్గొనగా విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లోను రాణించాలన్నారు. కాగా ఈ పోటీల్లో అండర్ -15 బాలుర విభాగంలో మొదటి బహుమతి జి.పృథ్వీ, అండర్–13లో రిజ్వాన్, అండర్–11లో చిద్విలాషిని, అండర్–9లో లక్ష్మీదీపిక, అండర్–7లో శాలిని మొదటి బహుమతి సాధించారు. కార్యక్రమంలో చెస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, నర్సింహారావు, చీఫ్ ఆర్బీటర్ రవికుమార్, మెంటర్ సత్యనారాయణ, కళాశాల సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.